# రసపాయి

చీకటిపడిన
బొంబాయిలో
తెరుచుకునే
అమ్మాయిలబజారు!

పురాణపండ రంగనాథ్

అది నీడల పీఠభూమి!
విరసన ధ్వనుల వేది!
కోర్కెల పుట్ట!
సంఘర్షణల సీమ!
సిగ్గు దొంతరల తమలపాకు!
'హీరోయిజాని'కి పురిటిగడ్డ!
అదే బొంబాయి నగరపు
కామాటిపురా!
పేరులేని ఎన్నో పిండాలకు తల్లి!
కోర్కెల నెత్తుటిగడ్డల్ని చుట్టుకొన్న
పాట్లం!
కామం తీరిన పశువు విసిరేసిన ఎర్రిమల్లి
రక్తసంబంధం గుర్తుంచుకోని
బొంబాయి నగరం తల్లిదీనికి!
త్రాగుబోతులు, కోర్కెల పులులు
ఉడుకు నెత్తురులు, రోగం బల్లులు ఇక్కడ
స్ఖలనాలు చేసుకొంటాయి. తొడల మధ్య
స్వర్గద్వారంలో వీర్యవమనం
ఇక్కడి కామాచార నిత్య సంప్రదాయం!
కామాటిపురా చీకటి భర్తకి భార్య!

ఎవరికీ చెల్లెలూ కాదు... ఇల్లాలూ కాదు! కాని బాధకి తోబుట్టువు..

ఉపశమనానికి ఆయువుపట్టువు.

ఊదారంగు వర్ణ మేఘంలోంచి సూర్యుడు చిట్లిచూసినపుడు ఈ కామాటిపురా–స్త్రీని అనుకొంటుంది! ఆమె ఒంటిపై రక్తధారలు నిశ్శబ్దంగా స్రవించినపుడు తాను ప్రాణం వున్న స్త్రీని అనుకొంటుంది! అంతలోనే జ్ఞానోదయం అయినట్లు తాను తల్లిని కాను చెల్లిని కాను, ఆలిని కాను "అసలు స్త్రీనే కాను అని అదోలా అవుతుంది!

ఒకరిని అరెస్టు చేశారు. మిగిలినవారు పరారీలో ఉన్నారు. వారు కామాటిపురాలోనే దాగి ఉన్నారని తనపై కక్ష తీర్చుకొంటారని టీచర్ ఆవేదన, భయం వ్యక్తం చేశాడు. కామాటిపురాలో ఇలాంటి సంఘటనలకి కొదువలేదు.

ఇక్కడి కొందరు యువకులు వయసు తిమ్మిరిలోఆటలాడతారు. ఎదుటివారి జీవితాలతో ఆడుతారు. ఇక్కడేం జరిగింది? ఏం జరుగులోంది? హత్యలు జరుగుతున్నాయి. హంతకులు తప్పించుకొంటున్నారు!

ఇదేమీ హత్యా రహస్యం కాదు. ఓపెన్ సీక్రెట్. రేపు ఎవరివంతో ఎవరికి తెలుసు? దీనికి ఒకటే సమాధానం!

''కామాటిపురాలో నివసించే ప్రజలందరూ ఈ ముఠాలకి, గూండాలకి వ్యతిరేకంగా ఐక్యంకావాలి. ఏ రాజకీయ పలుకుబడులు, ధనబలం, కీర్తిబలం లేని సాధారణ పౌరులు మాత్రమే పోలీసు యంత్రాంగాన్ని ప్రేరేపించగలగాలి. ఇదే జరిగితే ఇక చీకటి ప్రదేశంలో ఎలాంటి మార్పువస్తుంది? ఒక మహానగరం ఎంతటి ఘన విజయాన్ని సాధించగలుగుతుంది? ఆలోచించండి!

* * *

నేను కామాటిపురాని
పతనమైన జీవితాన్ని
ఏ ఆశ లేని ఆర్తిని!
నా శరీరం తక్కువగా రక్తాన్ని
స్రవించినపుడు మాత్రమే నోరు విప్పగలదాన్ని!
నా మౌన వేదన మీకు అర్థంఅయిందా?
నా అస్పష్ట కంఠస్వరం మీకు వినిపిస్తోందా?
కామాటిపురా రూపంలో వున్న
ఈనాటి వికృత సమాజానికి
ప్రతిరూపాన్ని!
నేను 'కామాటిపురా'ని!!

## రాజకీయం!



తన ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టడంలో తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత ఎంత రాటుదేలిందో ఈ సంఘటన చదివితే మీకే తెలుస్తుంది! కరుణానిధి కొడుకు 'ముత్తు'కు తండ్రితో పడటంలేదని తెల్సుకున్న జయలలిత ఆలస్యం చేయకుండా అతడ్ని తన అన్నాడీఎంకెలో చేర్చుకుంది! అక్కడితో ఆగక 'ముత్తు' — తన ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనందువల్ల సహాయం చేయమని జయలలితను అడిగాడు! అదే అదనుగాని ఆమె అతడికి నెలకు పదివేలు వచ్చేలా అయిదులక్షల రూపాయల ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను బహుమతిగా ఇప్పించిదట! కరుణానిధి ఒకప్పుడు తన కొడుకు 'ముత్తు'ను ఎంజీఆర్‌కు ప్రత్యర్థిగా పరిచయంచేస్తే... ఇప్పుడేమో జయలలిత అతగాడ్ని తండ్రికి ప్రత్యర్థిగా నిలబెట్టింది. వహ్వా జయలలిత!

- బాపటర్